


# నవభూమి

నల్లగొండ

అనుబంధం

10 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ

# దహనం

- మల్లన్నపై కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు
- పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు







**భూదాన్‌పోచంపల్లి నవభూమి** వరంగల్ సభలో రెడ్డి నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై వెంటనే చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం అధ్యక్షుడు రామసాని చంద్రశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, రెడ్డి సంఘంనాయకులు డిమాండ్ చేశారు.పురపాలక కేంద్రంలో ఆదివారం మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నేతాజీ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిరసన కార్యక్రమాలను నిర్వహించి .అనంతరం మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయనపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పక్ష నేత మంచి హోదాలో ఉంటూ కులాల మధ్య తన పబ్బం గడుపుకోవడం కోసం చిచ్చు పెడుతున్నాడని వారు విమర్శించారు. చేసిన వాక్యాలను వెనకకు తీసుకొని వెంటనే రెడ్డి సంఘాల నాయకులందరికీ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రం వ్రతం చేసి అరెస్టు అయ్యేంతవరకు ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమసంఘం ఉపాధ్యక్షులు నోముల నాగిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శి కొమురెల్లి శేఖర్ రెడ్డి, కోశాధికారి కేసారం కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఏనుగు కిషన్ రెడ్డి ,బొక్క బాలిరెడ్డి ,సామల రాజిరెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, నోముల బస్వారెడ్డి, రామిడి పాండు రెడ్డి, సామల సుధాకర్ రెడ్డి, రామారెడ్డి ,ఆదిరెడ్డి పిట్ట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహారెడ్డి ,సుధీర్ రెడ్డి ,అశ్విన్ రెడ్డి ,సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెలాఖరులోగా పశుగణన పూర్తి చేయాలి



2

## రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15%

# నిధులు కేటాయించాలి

### టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బడుగుల సైదులు



**కోదాడ ఫిబ్రవరి 9 (నవభూమి ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఫిబ్రవరిలో ప్రవేశపెట్టబోయే 2025-26 వార్షిక బడ్జెట్లో విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని టి పి టి ఎఫ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బడుగుల సైదులు ఆదివారము నాడు కోదాడ లో పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అభయహస్తం పేరుతో విద్యకు 15% నిధులు బడ్జెట్ కేటాయించి, బడులను పటిష్టం చేసి నాణ్యమైన విద్యను అందించాలి. రాహుల్ గాంధీ కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని రాష్ట్రంలో జోడోయాత్ర సందర్భంగా ప్రకటించారని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం విద్యకు కేటాయించిన సగటు బడ్జెట్ 6.6% మాత్రమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం గత బడ్జెట్ 2024 - 25 లో కూడా విద్య కు కేటాయించింది 7.6% మాత్రమే. ఇది దేశంలో అన్ని రాష్ట్రాలలో విద్యకు కేటాయించిన బడ్జెట్ సగటు 14.7% లో సగం మాత్రమే . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకం, బడిలో పిల్లల నమోదును పెంచడం,మౌలిక సదుపాయాలు కల్పన, పౌష్టికాహారం అందించడం, ఉపాధ్యాయ సమస్యలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారి వేతనాల పెంపు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ప్రతి పాఠశాలకు ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, స్కావెంజర్ల ఏర్పాటు, క్రీడా ప్రాంగణం, క్రీడా సామాగ్రి, కంప్యూటరీ కరణ, లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాలలు, పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పించడానికి రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు నిధులు 15% మేరకు కేటాయించడం ప్రాధాన్యతను గుర్తించి, ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు . రాష్ట్రంలో ప్రైవేటు విద్యను, ఫీజుల దోపిడీని నియంత్రించడం కోసం... విద్యా కమిషన్ , విద్యా పరిరక్షణ కమిటీ సూచించిన మేరకు ఫీజుల రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యా హక్కు చట్టం మేరకు 25 శాతం సీట్లను ప్రైవేటు పాఠశాలలో పేదలకు కేటాయించాలి. విద్యా ప్రమాణాల పెంపుదల పర్యవేక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల ద్వారానే విద్యార్థులకు సంపూర్ణ వికాసం, మానవ వనరుల పెంపుదల లో విద్య కీలకమైనది, పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య నందించినప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో విద్యా పరిస్థితిని గుర్తించి, సమూలమైన మార్పులు చేసి అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా విద్యకు 15% నిధులు కేటాయించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.



## మహా భోగ భండార్ పూజల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్

2

## కుమ్మర్లను ఎస్టి జాబితాలోకి మార్చాలి

### సంచార జాతులుగా నివసిస్తున్న కుమ్మర్ల మీద దాడులను అరికట్టాలి

### కుమ్మరి (శాలివాహన )జిల్లా నాయకులు కొలిచలం శ్రీనివాసరావు



**కోదాడ ఫిబ్రవరి9(నవభూమి ప్రతినిధి)** ఆర్థికంగా విద్యారంగపరంగా వెనకబడ్డ కుమ్మరి కులాన్ని బిసి బి నుండి ఎస్టీ జాబితాలో కి మార్చాలని సూర్యాపేట జిల్లా కుమ్మరి (శాలివాహన) నాయకులు కొలిచలం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కుమ్మరి కులాన్ని కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పట్టించుకోక పోవడంతో సంచారం జాతలు గా నివసిస్తున్న కుమ్మరులు ఆర్థికపరంగా విద్యారంగ పరంగా రాజకీయంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మట్టి నమ్ముకుని పనిచేస్తున్న కుమ్మరి కులాన్ని అవహేళన చేస్తూ కుమ్మరి వృత్తిని అవమానిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న కుమ్మర్లును కులం పేరుతో దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ కులాన్ని అవహేళన చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మట్టిని కుండగా మార్చే నైపుణ్యం కొన్ని వందల వేల క్రితమే నాగరికత నేర్పిన కులం కుమ్మరు లదని, కొన్ని వందల వేల ఇండ్ల క్రితం మట్టికుండ లేనిదే మనుగడ లేదు అని గుర్తు చేశారు. అలాంటి గొప్ప సంస్కృతి కుమ్మరి సంస్కృతి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్థికంగా రాజకీయంగా విద్యారంగపరంగా వృత్తిపరంగా నష్టపోయిన కుమ్మరి కులం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంచార జాతులుగా ఉన్న కుమ్మరలను ఎస్టీ జాబితాలోనికి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల క్షేత్ర సందర్శన

### కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన గురుకుల బాలికలు

**కోదాడ ఫిబ్రవరి 9(నవభూమి ప్రతినిధి)** ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు ఆదివారం క్షేత్ర సందర్శన నిర్వహించారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. మల్బరీ ఆకుల తయారీ, వరి సాగు, కూరగాయల, పండ్ల తోటల సాగు, వర్మీ కంపోస్టు ఎరువు తయారీ, చేపల పెంపకం తదితర అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. సీనియర్ ఫ్యాకల్టీ, శాస్త్రవేత్త బి సౌమ్య విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రంలో సాగు చేస్తున్న పంటలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు శాస్త్రవేత్త సౌమ్య అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల విద్యానాన్ని పరిశీలించారు. కృషివిజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు సాగు చేస్తున్న పంటలపై అవగాహన పెంపొందించుకున్నారు. క్షేత్ర సందర్శన తమకు ఎంతో విజ్ఞానాన్ని ప్రసాదించిందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు రవికృష్ణ, రజిని, శైలజ, రాజ్యలక్ష్మి, భగీరథ, మంజుల, అనూష, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి నెలాఖరులోగా

# పశుగణన పూర్తి చేయాలి



జిల్లా పశువైద్యాధికారి ఖాద్రీ

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 9:-** ఈ నెల ఆఖరులోగా 21 జాతీయ పశుగణన పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా పశు వైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ఎంఎ ఖాద్రీ కోరారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరీయన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా 2025 దైనందిన డైరీ, క్యాలెండర్ జిల్లా అధ్యక్షులు ఎండి. అజీముద్దీన్, కార్యదర్శి ఎం.ఎ.జానీ పాష ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ఎంఎ .ఖాద్రి, సహాయ సంచాలకులు డాక్టర్. విశ్వేశ్వర్ రావ్, జిల్లా టీఎన్జీఓ కార్యదర్శి జె.శేఖర్రెడ్డి ఆవిష్కరించారు. డివిఎహెచ్ఓ మాట్లాడుతూ 21వ పశుగణను ఈ నెల 28 వరకు పూర్తి చేయాలని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.టీఎన్జీఓస్ కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవ చేసే పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ శాఖకు గుర్తింపును తీసుకుని వస్తున్నారని కొనియాడారు.పి అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యోగుల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా టీఎన్జీవోస్ జిల్లా సంఘం అధ్యక్షులు ఎన్ మురళి సారధ్యంలో పనిచేస్తుందని వివరించారు.ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు అజీముద్దీన్, జానీపాష మాట్లాడుతూ జిల్లా టీఎన్జీవోస్ సారధ్యంలో అన్ని శాఖల ఫోరమ్స్, యూనిట్స్ క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని , అనునిత్యం ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం టీఎన్జీవోస్ సంఘమని వివరించారు.కార్యక్రమంలో వెటర్నరీ ఫోరం సహాధ్యక్షులు డి.సుజాత, కోశాధికారి డి. నాగరాజు యాదవ్ ఉపాధ్యక్షులు డి.జీవన్ ప్రకాష్, జనార్ధన్, స్వాతి జ్యోతిలత, లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు : నిర్మల, సమీన, అరుణ, కార్యవర్గ సభ్యులు అనిత, హుస్సేన్, భానుశ్రీ,, రాజశేఖర్, జిల్లా పారావెట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహా భోగ భండార్ పూజల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 9:-** దామరచర్ల మండలం పెద్దతండలో ఆదివారం నిర్వహించిన గిరిజనుల దైవం మాతృ సాత్ స్వామి మహా బోగ్ బండార్ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఆయన గ్రామస్థులతో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో పంటలు గ్రామస్థులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, సిద్దు నాయక్, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..







## చెర్వుగట్టుపై వైభవంగా దోపోత్సవం



**నార్కట్పల్లి, నవభూమి :** నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెర్వుగట్టులోని పార్వతీ జడలరామలింగేశ్వరస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున దోపోత్సవం నిర్వహించారు. అశ్వవాహనంపై పార్వతీపరమేశ్వరుల ఉత్సవమూర్తులను ప్రతిష్టింపజేసి ఆలయ వీధుల గుండా కల్యాణమంటపం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురాణసాంప్రదాయా లను ఆచరిస్తూ దోపోత్సవాన్ని నిర్వహించారు. దోపోత్సవ వృత్తాంతాన్ని ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ భక్తులకు వివరించారు. అనంతరం ఉదయం అష్టోత్తర శత కలశాలతో స్వామివారికి అర్చకులు శ్రీకాంతశర్మ, సతీశశర్మ, సురేశశర్మ, నాగఫణిశర్మలతో అభిషేకం సూర్యనమస్కారాలు, దీక్షా హెూమాలు, బలిహరణ అనంతరం ఈవో నవీనకుమార్ చేతుల మీదుగా మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ధ్వజాన్ని అవరోహణ చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య త్రిశూలస్నానం, వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ కైంకర్యాల్లోని పూజా క్రతువుల్లో పాల్గొన్న యాజ్ఞీకులు, అర్చకులకు దేవస్థానం ఆధ్వర్యంలో పండిత సన్మానం జరిగింది. రాత్రి పుష్పోత్సవం, ఏకాంత సేవలను నిర్వహించారు. వేడుకలో ఈవో నవీనకుమార్, పర్యవేక్షకుడు తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, లింగయ్య, రాజయ్య, వెంకటయ్య, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ్ సంఘ కమిటీ సభ్యులకు ఘనసన్మానం



**కోదాడ ఫిబ్రవరి 9 (నవభూమి ప్రతినిధి)** సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి అఖిల భారత యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు వారి కమిటీ సభ్యులను గుండెబోయిన రమేష్, బడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆదివారం పట్టణంలోని నియోజకవర్గ పట్టణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ యాదవ్, పిన్నెబోయినశ్రీనివాస్ యాదవ్,మాదాల ఉపేందర్ యాదవ్, రాముడు, గంధం ఉపేందర్ యాదవ్, చిమట శ్రీనివాస్ యాదవ్, ఎం సైదుబాబు యాదవ్, జంగాల కృష్ణయ్య, లిక్కి మోహన్ రావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

## ప్రమాదంలో గాయపడ్డ జట్ల రాము, ,జల్లా దేవేందర్



**భూదాన్ పోచంపల్లి నవభూమి** రెండు ద్విచక్ర వాహనాలు ఒకరికి ఒకరు ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన పురపాలక కేంద్రంలోని పద్మనగర్ కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. పురపాలక కేంద్రానికి చెందిన జట్ల రాము పని నిమిత్తం యాక్టివా బైక్ పై వెళ్లి పద్మ నగర్ సమీపంలోని డివైడర్ ని క్రాస్ చేస్తుండగా పద్మ నగర్ కు చెందిన జిల్లా దేవేందర్ పోచంపల్లి వైపు వెళుతుండగా రెండు బైకులు ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం జరిగింది ఈ నేపథ్యంలో ఇరువురికి తలలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను అంబులెన్సో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు . కాగా రాముకు తలకు తీవ్ర గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధనియాకుల గురవయ్య

## సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు



**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 9( నవభూమి)** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ఉమ్మడి సూర్యాపేట డివిజన్ సిపిఎం కార్యదర్శి దివంగత కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 25 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీన మండల కేంద్రంలో. అన్ని గ్రామాలలో జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు తెలిపారు . ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉమ్మడి తుంగతుర్తి సూర్యాపేట సిపిఎం డివిజన్ కార్యదర్శిగా ఉండి . సిపిఎం పార్టీ నుంచి చాలామంది ఎంపీపీ లు. జెడ్పిటిసి లు. సర్పంచులు ఎంపీటీసీలు. విద్యా కమిటీ చైర్మన్ లు గెలుపొందడానికి కామ్రేడ్ గురవయ్య కృషి చేశాడని తెలిపారు.. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాలకులతో పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు.ఇది చూసిన ప్రత్యర్థి వర్గీయులు గురవయ్య ఉంటే మనుగడ సాధించలేమని ఆయనపై కక్షగట్టి సూర్యాపేట పట్టణంలో 1999 ఫిబ్రవరి 11వ తేదీన దారికాచి అతి కిరాతకంగా నరికి చంపినట్లు ఆయన తెలిపారు. కామ్రేడ్ గురువయ్య ను హత్య చేస్తే సిపిఎం లేకుండా పోతుందని శత్రువులు భ్రమపడ్డారని తెలిపారు.పేద ప్రజల గుండెల్లో కామ్రేడ్ గురవయ్య చిరస్మరణీయంగా ఉన్నాడన్నారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రణప్పంగి కృష్ణ.మడ్డి అంజిబాబు.వీరబోయిన రవి. అయిత బోయిన సత్యనారాయణ. నేమ్మాది అడివయ్య రమేష్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిర్భయంగా రైతులు వ్యాపారాలు చేసుకోవచ్చు

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతిమ్మ సుధీర్







**కోదాడ ఫిబ్రవరి 9 (నవభూమి ప్రతినిధి)** కోదాడ వ్యవసాయ మార్కెట్ లో రైతులు, వ్యాపారస్తులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను వైస్ చైర్మన్ బషీర్,డైరెక్టర్లతో కలిసి పరిశించి రైతులతో మాట్లాడారు.మార్కెట్ యార్డ్ లో తాగునీరు తోపాటు పశువులకు, వ్యాపారస్తులకు,రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్ లో సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్తా మన్నారు. అనంతరం చిలుకూరులో గల గోదాం కు దారి లేదని రైతులు తెలపగా వెళ్లి పరిశీలించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు,శ్రీను, వీరబాబు,సూర్యం,దైవమని,వేణు,కోటయ్య,అమర్ సింగ్,శ్రీను,సెక్రటరీ రాహుల్ మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఫిబ్రవరి 9( నవభూమి):** పెన్పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొచ్చెర్ల గోపయ్య కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూ..ఆర్థిక సహాయం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొచ్చర్ల గోపయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో %రాజూ% మాజీ వైస్ చైర్మన్ వరికల్లు శ్రీనివాస్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల వెంకట రెడ్డి గారు, రనబోతు శ్రీనివాస్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్టిపల్లి అంజయ్య గారు, గొట్టిపర్తి గోపయ్య గారు, చింత రాంబాబు గారు, జాల సైదులు ( గాంధీ) గారు, జెక్కి అంజయ్య గారు, దొంతగాని రాంబాబు గారు తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తి సమీకృత మార్కెట్

## మొండి పిల్లర్లు దర్శనం... అడవిలా మారిన ప్రాంగణం





**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 9:-** మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు ఆవరణలో బిఆర్ఎస్ ప్రభుత్వ డిహయాంలో అసంపూర్తి నిర్మాణాల్లో సమీకృత వేజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయం పనులు పిల్లర్ల వరకే సాగి ఆగిపోయాయి, మొండి పిల్లర్లు, అడవిమయమయ్యాయి. మిర్యాలగూడ పట్టణంలో కూరగాయలు, మాంసాహారం, చేపలు, పండ్లు ఒక చోటే విక్రయించాలనే సద్ ఉద్దేశ్యంతో సుమారు 4.50కోట్ల రూపాయల వ్యయంతో సమీకృత మార్కెట్ సముదాయం నిర్మాణ పనులకు అప్పటి ఇంధన శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు , మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయల మేర పనులను కాంట్రాక్టర్ చేశాడు. కేవలం 80,000 రూపాయలు రావడంతో ఐనా పనులు కొనసాగించారు. చేసిన పనులకు ఇంకా మిగిలిన బిల్లులు రాకపోవడంతో చూసి చూసి ఆపేసారు. పిల్లర్ల వరకు నిర్మాణ పనులు జరిగినా కొనసాగించేందుకు కాంట్రాక్టర్ ధైర్యం చేయడం లేదు. దీంతో మొండి పిల్లర్లు అడవిలా మొలచిన పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా మొండి పిల్లర్ల మధ్య పొదల చాటున అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయి. ఆకతాయిలు, మందుబాబులు మద్యం సేవించే అడ్డాల, బహిర్భూమిగా మారింది. ఇప్పటికైనా అధికారులు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని, ఫుట్ పాత్ వ్యాపారులకు పునరావాసం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా

## సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధనచారి

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 9:-** విశ్వబ్రాహ్మణుల, స్వర్ణకారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్వర్ణకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.గోవర్ధనాచారి అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు ఎస్. ఈశ్వరచారి అధ్వర్యంలో ఆదివారం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్థానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్ చారి, కోశాధికారి కె.జనార్ధన్ చారి, ముఖ్య సలహాదారులు డి.రామాచారి, కె.ఉపేంద్రచారి, రవీంద్రచారి, యాదగిరి, భిక్షంచారులు పాల్గొన్నారు.

